క్లుప్తంగా

దుప్పట్ల పంపిణీ

సోమశిల: అనంతసాగరంలోని సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ప్రీ క్రిస్మస్ సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరుకు చెందిన ఈఎంసీ ఫౌండేషన్ నిర్వాహకుడు ఎడ్వర్డ్ పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సెంటినరి తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘ సెక్రటరీ వడ్లపల్లి నాగేంద్ర, స్థానిక సంఘ కాపర్లు ఎల్లటూరి రాజ్‌కుమార్, సంఘ అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజు, వైస్‌ట్రెజరర్ మాధవరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చేజర్ల: మండలంలోని ఏటూరు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు..మండలంలోని కండాపురానికి చెందిన కాకర్ల సురేష్ మంగళవారం ఉదయం మోటార్‌సైకిల్‌పై నెల్లూరు వెళ్లాడు. పని ముగించుకుని రాత్రి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో ఏటూరు వద్ద గేదెను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడ్ని 108 వాహన సిబ్బంది నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చేజర్ల ఎస్సై ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పరామర్శ

సోమశిల: ఏఎస్‌పేట ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, అనంతసాగరం బిట్–1 ఎంపీటీసీ సభ్యులు బుజ్జమ్మల మాతృమూర్తి మెట్టుకూరు చెన్నమ్మ ఉత్తరక్రియలు అనంతసాగరంలోని వారి స్వగృహంలో బుధవారం జరిగాయి. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై చెన్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైఎస్సార్ బీమా నగదు పంపిణీ

వరికుంటపాడు: దక్కనూరుకు చెందిన యడవల్లి ఆరోను ఇటీవల మరణించగా వైఎస్సార్ బీమా పథకం కింద తక్షణ సాయంగా రూ.10 వేలు నగదు మంజూరైంది. ఈ మొత్తాన్ని ఆరోను భార్య యడవల్లి మరియమ్మకు సర్పంచ్ ఉండేల సుబ్బారెడ్డి బుధవారం అందజేశారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

ఆత్మకూరు రూరల్/సంగం: ఆత్మకూరు, సంగంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం సైన్స్‌ఫేర్స్ నిర్వహించారు. రెండ్రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ సైన్స్‌ఫేర్స్‌లో ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు వివిధ రకాల నమూనాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. హెచ్‌ఎంలు అనంతలక్ష్మి, బుజ్జయ్య, సైన్స్ ఉపాధ్యాయులు ప్రమీల, బీసీ పెంచలయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

స్వర్ణ దీపం ట్రస్ట్‌కు ఆర్థిక సాయం

జలదంకి: బ్రాహ్మణక్రాకలోని విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు స్వర్ణ దీపం ట్రస్ట్‌కు బుధవారం రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. స్వచ్ఛంద సేవలో భాగంగా నగదు సాయం అందజేసినట్లు కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి తెలిపారు. ఎంఈఓ శ్రీధర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై అవగాహన

ఆత్మకూరురూరల్: పట్టణంలోని పాత ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ఏపీ రైతు సంఘాల ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది కేవీ శేషారెడ్డి మాట్లాడుతూ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో కలిగే లాభనష్టాలను వివరించారు. న్యాయవాదులు షేక్ నజీర్, ఎం మధుసూదన్, సురేష్, అహ్మద్‌బాషా, రైతు సంఘ నాయకుడు లక్కు ప్రసాద్ పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

వరికుంటపాడు: బీఎల్వోలు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో బుధవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫారం 6,7,8లను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. గురువారం జిల్లాలో రాష్ట్ర అబ్జర్వర్ బృందం పర్యటించనుందని, బీఎల్వోలు, ఏఈఆర్వో లు రికార్డులను సిద్ధం చేసుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి



ఆత్మకూరులో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు రూరల్: సోమశిల జలాశయంలో నీరు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఉత్తర కాలువకు 3 టీఎంసీలను మాత్రమే సాగునీటి కోసం విడుదల చేస్తారని, రైతులు సాగునీటిని పొదుపుగా వాడుకుని పంటలను పండించుకోవాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆత్మకూరు, నువ్వూరుపాడు, యడవల్లి గ్రామాలకు చెందిన రైతులు బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. సాగునీటి సమస్యలను విన్నవించారు. మెరక మీద ఉండే నువ్వూరుపాడు తూముకు సాగునీరు అందాలంటే ఆత్మకూరు చెరువుకు సాగునీరు నిరంతరం ప్రవహిస్తేనే సాధ్యమవుతుందని, అధికారులతో మాట్లాడి కేటాయించిన నీరు నిత్యం పారేలా చూడాలని కోరారు. చెరువుకు సాగునీటిని సరఫరా చేసే ఏటి కాలువకు మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు కమిటీలుగా ఏర్పడి సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులందరూ వరి పంట సాగుచేయకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. త్వరలో అధికారులు, రైతులతో సమావేశం నిర్వహించి సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

సీఎం జన్మదిన వేడుకల ఏర్పాట్ల పరిశీలన

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం జన్మదిన వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం, కేక్ కటింగ్, విద్యార్థులకు ట్యాబ్‌లు, రైతులకు పట్టాలు, నూతన ఆరోగ్య శ్రీకార్డులు, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ, తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిల్లారి ఆదిశేషయ్య, నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నందవరం ప్రసాద్, కేతా రవి, కే కిషోర్‌రెడ్డి, సయ్యద్ జమీర్, కలాం, రైతు నాయకులు నువ్వూరుపాడు శ్రీనివాసులురెడ్డి, గుండాల మునిరెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో సీఎం జన్మదిన వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిని పార్టీ పదవులు పొందిన పలువురు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు గంధళ్ల లక్ష్మి, జిల్లా ఐటీ వింగ్ ప్రధాన కార్యదర్శి నాపా యువరాజ్ ఉన్నారు.

ప్రతి గడపలో జగనన్నకు ఆదరణ



14వ వార్డులో బ్రోచర్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రతి గడపలో జగనన్నకు ఆదరణ లభిస్తోందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 14వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి బుక్‌లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నూరు శాతం నెరవేర్చారని చెప్పారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారని తెలిపారు. గతంలో మాదిరి మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా గ్రామాల్లోనే సచివాలయాల ద్వారా అన్ని రకాల సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు సుస్థిర అభివృద్ధికి జగనన్న అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. అందులో భాగంగా నాడు–నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. పారిశ్రామల స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, మందా శ్రీనివాసులు, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించాలి



జీ అయ్యవారిపల్లెలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వరికుంటపాడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తూర్పుబోమయమడుగులలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం ఆయన నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల్లోని పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పిస్తున్న ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి ఏకంగా రూ.25 లక్షలకు పెంచారని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌ను రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, డైరెక్టర్ జక్కం శ్రీనివాసులరెడ్డి, నాయకులు మాగంటి శ్రీనివాసులు, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, సుబ్బారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆలీఅహ్మద్, మాజీ డైరెక్టర్ దారి ఎర్రా ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు తెలుసుకునేందుకే రచ్చబండ

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకే రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి మండలం జీ అయ్యవారిపల్లెలో బుధవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అసంపూర్తిగా ఉన్న బండగానిపల్లె ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, పొలాలు, నివేశన స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయాలని, సోమశిల జలాలు అందేలా చూడాలని, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని కోరారు. స్పందించిన రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండగలోపు ఘాట్‌రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చి జనవరి నెలాఖరులోగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వ్యవసాయ భూములు, నివేశన స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వెంకట్రామయ్య, వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ఎం సుబ్బారెడి, జీ వెంగళ్‌రెడ్డి, ఖాజారంతుల్లా, ఎన్.రమణారెడ్డి, అక్కుల్‌రెడ్డి, ఏ.భాస్కరరెడ్డి, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



తూర్పుబోయమడుగులో బుక్‌లెట్లు అందజేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి దాతృత్వం



ఆత్మకూరు రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న బోయలచిరివెళ్ల గ్రామానికి చెందిన రాపూరు శ్రీనివాసులురెడ్డి కుమార్తెకు మరింత మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం ఆత్మకూరులోని తన కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డికి రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. గతంలో శ్రీనివాసులరెడ్డి కుమార్తెకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సీఎం సహాయనిధి నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. ఆపరేషన్‌కు మరిన్ని నిధులు అవసరమైన నేపథ్యంలో ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి నగదు సాయం అందజేశారు.

బహుమతుల ప్రదానం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో పరిధిలోని సంగం–పొదలకూరు, ఆత్మకూరు–సోమశిల మార్గాల్లో ప్రయాణించిన వారికి శ్రీవారి ఆస్పత్రి సహకారంతో ఆర్టీసీ ప్రకటించిన బహుమతులను డిపో మేనేజర్ కరిమున్నీసా, సీఐ కల్పన బుధవారం అందజేశారు. ఆత్మకూరులోని ఎంజీఆర్ బస్‌స్టేషన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నోటి వెంకటేశ్వరరెడ్డి, ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందేలా చర్యలు

జలదంకి: సోమశిల ప్రాజెక్ట్ ద్వారా కావలి కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీరందేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో కావలి కాలువ ఈఈ శ్రీనివాసరావు, డీఈ మహేష్, ఏఈలతో బుధవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి కాలువ ద్వారా 3 టీఎంసీలు ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారని గుర్తుచేశారు. ప్రస్తుతం కావలి కాలువ ద్వారా జలదంకి మండల రైతులకు 150 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారని తెలిపారు. జలదంకి మండల రైతుల సాగునీటి సమస్యను జిల్లా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఇన్‌చార్జి మంత్రి అంబటి రాంబాబు దృష్టికి తీసుకెళతామన్నారు. ప్రస్తుతం కావలి కాలువకు కేటాయించిన మూడు టీఎంసీలకు అదనంగా మరో రెండు టీఎంసీలు విడుదల చేయించేందుకు కృషి చేస్తామన్నారు. జలదంకి మండల రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పాలవెల్లి మాలకొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, చేవూరి శ్రీనివాసులురెడ్డి, రావి ప్రసాద్‌నాయుడు, తమ్మినేని సతీష్, గుర్రం జగ్గయ్య, బోడిమండ్ల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కావలి కాలువ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న రాజగోపాల్‌రెడ్డి

సన్మానం

వరికుంటపాడు: వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలకు ఎంపికైన పలువురిని ఉదయగిరిలోని మాజీ సర్పంచ్ గాజుల సిరాజుద్దీన్ నివాసంలో జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు గాజుల తాజుద్దీన్ ఆధ్వర్యంలో నాయకులు, మిత్రులు బుధవారం ఘనంగా సన్మానించారు. జిల్లా యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి గాజుల షర్ఫుద్దీన్, జిల్లా వైద్యుల సంఘ ప్రధానకార్యదర్శి షేక్.మస్తాన్, మైనార్టీ కార్యదర్శి ఎస్‌ఎండీ కరీం, సేవా దళ్ కార్యదర్శి మట్లా.రామయ్య, వైఎస్సార్ విద్యార్థి సంఘ కార్యదర్శి షేక్ అన్సర్, ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ కాకి రమణయ్య, మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ గోగుల మల్లీశ్వరీను శాలువాలు, పూలమాలలతో సన్మానించి అభినందించారు.

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

చేజర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. చేజర్లలోని జగనన్న కాలనీలో గృహ నిర్మాణాల శ్లాబ్ పనులను బుధవారం ఆయన అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గృహాలను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. చేజర్ల సర్పంచ్ ఏ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు వంటేరు సుధీర్‌కుమార్‌రెడ్డి, వంగవరపు ఆనంద్‌రెడ్డి, వీరాస్వామి, గువ్వల బాలయ్య, హౌసింగ్ ఏఈ ప్రకాశ్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

వరికుంటపాడు: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీటీసీ మోదీ రామాంజనేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి బిట్–1 సచివాలయం పరిధిలో సర్పంచ్ పీ సామ్రాజ్యం అధ్యక్షతన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల పెంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మల్లికార్జున, వైద్యాధికారిణి వినీత, ఏపీఎం ఖాజారంతుల్లా, ఎంపీటీసీలు పెదమస్తానీ, సుభానీ, ఉపసర్పంచ్ ముర్తుజాహుస్సేన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్సి యస్దానీ, దాసరపల్లి, శకునాలపల్లి సర్పంచ్‌లు గౌస్‌మొహిద్దీన్, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ

మాదకద్రవ్యాల రవాణా నేరం

ఆత్మకూరురూరల్: మాదకద్రవ్యాల రవాణా నేరమని, ఆర్టీసీ సిబ్బంది వాటిని రవాణా చేయకుండా బాధ్యతగా పనిచేయాలని జిల్లా సెబ్ ఏఈఎస్ కృష్ణకిషోర్‌రెడ్డి, ఆత్మకూరు సెబ్ సీఐ నయనతార సూచించారు. ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో మాదకద్రవ్యాల రవాణా నియంత్రణ చట్టాలపై వారు ఆర్టీసీ ఉద్యోగులకు బుధవారం వారు అవగాహన కల్పించారు. ప్రభుత్వ చట్టాలకు అనుగుణంగా ప్రతి ఉద్యోగి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆత్మకూరు డిపో మేనేజరు కరిమున్నీసా, సీఐ కల్పన, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



నేడు సీఎం జగన్ జన్మదిన వేడుకలు

కలిగిరి: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను గురువారం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి బుధవారం తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కొండాపురం: స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద సీఎం పుట్టిన రోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర బుధవారం తెలిపారు. రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ, రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలన

అల్లూరు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తిరుపతి విద్యుత్ శాఖ టెక్నికల్ డైరెక్టర్ సుబ్బారాజు బుధవారం పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే టోల్‌ఫ్రీ నంబర్ 1912ను సంప్రదిస్తే తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట అల్లూరు టౌన్ ఏఈ షేక్ మస్తాన్ ఉన్నారు.





రైతులకు సాగునీరందించాలి



జలదంకి: మండల రైతాంగానికి సాగునీరందించాలని మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి కోరారు. బ్రాహ్మణక్రాకలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో వరి ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ 72 వేల టన్నులు ఉండగా, ఒక్క జలదంకి మండలం నుంచి 20 వేల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. మండలంలో కావలి కాలువ కింద లక్ష ఎకరాల పొలం ఉందన్నారు. అధికారులు డెల్టా, నాన్‌డెల్టా పేరుతో కావలి కాలువ పరిధిలోని రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు. డెల్టా, నాన్ డెల్టా అనే తేడా చూపించకుండా రైతులకు సాగునీరందించాలని కోరారు. ప్రస్తుతం కావలి కాలువకు మూడు టీఎంసీలు ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నా సక్రమంగా అందడం లేదన్నారు. మరో రెండు టీఎంసీలు అదనంగా అందిస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. జలదంకి మండల రైతుల సాగునీటి సమస్యను జిల్లా మంత్రి కాకాణి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వంటేరు గోవర్ధన్‌రెడ్డి, చేవూరు పాపిరెడ్డి, జిలుమూడి వినయ్‌కుమార్‌రెడ్డి, వేలమూరి పాండురంగారెడ్డి, సర్పంచ్ ఇండ్ల సుధాకర్ పాల్గొన్నారు.